# ఊరకే రాదు...

గడియారం మూడు కొట్టింది. మధ్యాహ్నం ఎండ యింకా తగ్గలేదు. వడ గాడ్పులు వీస్తూనేవున్నాయి.

ఆ వేళ కాలేజీకి సెలవు అవడంవలన, నేనూ, అక్కయ్య యింట్లోనే వున్నాము. నాకేమీ తోచటంలేదు. కాసేపు బల్లమీద వున్న వారపత్రిక తీసి చదివాను.

తరవాత ఇంట్లో అమ్మ వున్నదేమో చూద్దామని వంటింట్లోకి వెళ్ళాను—కనపడలేదు...ఎక్కడకు వెళ్ళిందో యేమో! మధ్యాహ్నంపూట వొక క్షణంకూడా ఆవిడ యింట్లో వుండదు. నాన్న సరే సరి! ఆయనకు క్షణం తీరదు. ఎవళ్ళో వొకళ్ళు "డాక్టరుగారూ!" అంటూ పరుగెత్తుకొస్తారు. "బాబూ! ప్రాణం పోతోంది" అంటూ గొంతుమీద వచ్చి కూర్చుంటారు. ఇక ఆయన వూరుకోలేక కారు వేసుకుని వెళ్ళి చూసివస్తారు...ఏమిటో! ఆయన కాసేపు హాయిగా విశ్రాంతి తీసుకుందామంటే వీలు కావడంలేదు.

నాకు బాగా ఆకలవుతున్నది. అమ్మ యింట్లో లేకపోయేటప్పటికి, నాకు వొళ్ళు మండిపోయింది. ఆవిడ వుంటే, ఏదైనా ఫలహారం చేసేది. సరిగ్గా కాఫీవేళకు ఆవిడ లేకపోయేటప్పటికి నాకు చికాకు వేసింది—గబగబా సావిట్లోకి వచ్చి

"ఏమే, అక్కయ్యా! అమ్మ ఎక్కడకు వెళ్ళిందే?" అని అడిగాను.

"గుళ్ళో యివేళ ఏదో పురాణం చెప్తున్నారట! అక్కడకు వెళ్ళింది" అంది చదువుతున్న పుస్తకం మూసేస్తూ.

"ఈవిడకింకేమీ పని లేదల్లే వుందే!— ఎప్పుడూ పురాణాలూ, హరికథలూ...."

"ఇప్పుడేమి వచ్చిందిరా!" అంది అక్కయ్య అర్థంకాక.

"నాకు ఆకలవుతున్నదే! అమ్మవుంటే ఏదైనా టిఫిన్ చేస్తుందేమో నని......"

"దీనికేనా, ... నేను చేస్తానులే," అంటూ లేచి వంటింట్లోకి వెళ్ళింది.

అక్కయ్యకు వంట చేయడమంటే సరదా, చాలా బాగా చేస్తుంది కూడా. ఆమె వంటచేస్తే చాలారుచిగా వుంటుందని నాన్న మెచ్చుకుంటూ వుంటారు. "పిచ్చి పిల్ల! దానికన్నిపనులూ చేతనవును," అంటూ వుంటారు నాన్న ముద్దుగా.

కాలేజీలో చదువుతున్న దన్నమాటే కానీ, అక్కయ్యకు గర్వం ఏ కోశానా లేదు. పెద్దలంటే ఎంత వినయం! ఎంత విధేయత! ......నాన్న నిజంగా గర్వపడుతూ వుంటారు. అసలు అక్కయ్యలో వున్న మంచిగుణమేమంటే, ఏవిషయమూ గూఢంగా మాట్లాడదు. మనస్సులో ఎంతవుంటే అంతా పైకి అనేస్తుంది. బిడియం లేదు. తీరిక వున్నప్పుడు తల్లా అమ్మకు సహాయంచేస్తూ, అన్ని పనులూ నేర్చుకున్నది. ఆమె మొగుడు ఎవరో కాని, సుఖపడిపోతాడు...అక్కయ్య కాపురం సంగతి జ్ఞాపకం వచ్చినప్పుడల్లా అమ్మ దిగులుపడుతూ వుంటుంది. దానికి చిన్నప్పుడే పెళ్ళి చేశారు. అత్తవారేమో, ఏదో పేచీవచ్చి ఏలుకోవటంలేదు. అందు

## బి. విద్యాసాగర్

కని నాన్నగారు అక్కయ్యను కాలేజీలో చేర్పించారు. అమ్మకు దాని చదువంటే సుతరాం యిష్టంలేదు. అందుకని "ఎందుకండీ దానికి చదువు? వుద్యోగాలు చేయనా, ఊళ్ళు ఏలనా?" అని నాన్నగారితో అంటూ వుంటుంది. నాన్నగారు యిలాంటివి వినిపించుకోరు. అంత మాత్రంచేత ఆయనకు కూతురు కాపురం విషయంలో తాపత్రయం లేకపోలేదు. ఆయన చాలాసార్లు యిలమంచిలి వెళ్ళి వియ్యంకుడితో మాట్లాడి వచ్చారు. వాళ్ళు కూడా కోడల్ని కాపురానికి తీసుకువెళ్ళటానికి ఇప్పుడు సుముఖంగానే వున్నారు. ఎటొచ్చీ ఆమె చదువు పూర్తి అయిన తర్వాత తీసుకువెళ్దామనే ఉద్దేశంలో వున్నారు. అందువలన అక్కయ్య యింకా మా యింట్లోనే వుంది. దానిని చూచినప్పుడల్లా "ఇరవై యేళ్ళు వస్తున్నాయ్! ఇంకా యిది మనింట్లో వుండటమేమిటి?" అని అమ్మ తనలో కుమిలిపోతూ వుంటుంది, "ఎన్నాళ్ళు యింట్లో అట్టే పెట్టుకుంటారమ్మా" అని ఎవరన్నా అమ్మతో అంటే, ఆమె మనస్సు చివుక్కుమంటుంది. పెళ్ళయి పదేళ్ళు కావస్తున్నది. ఆ అల్లుడుగారు మళ్లీ మా గుమ్మం తొక్కలేదు. అందువలన ఆయన యిప్పుడెలా వుంటాడో ఎరగము. ఈపాటికి బాగా పెద్దవాడై, గురుపట్టలేనంతగా మారిపోయి వుండవచ్చును. పెళ్ళి అప్పుడు ఆయన సన్నగా వున్నట్టు జ్ఞాపకం. అయినా నాకుమాత్రమేమి తెలుసు! నేనూ అప్పటికి బాగాచిన్నవాడిని. ఆ మాటకు వస్తే అక్కయ్యకు కూడా ఎన్నో ఏళ్ళు లేవు పెళ్లినాటికి! మహా వుంటే పది ఏళ్ళు వుంటాయేమో! నేను యిలా ఆలోచిస్తూవుండగానే అక్కయ్య టిఫిన్ కానిచ్చి, నన్ను రమ్మని కేక వేసింది.

నేను లోపలకు వెళ్లి ఫలహారం చేస్తున్నాను. ఇంతలోనే తలుపు చప్పుడయింది. నేను వెళ్ళి తలుపుతీశాను. ఎవరో బ్రాహ్మడు విభూతిరేఖలు పెట్టుకుని ప్రత్యక్షమయాడు. చూడబోతే ఆయనకు పాతికయేళ్ళు వుంటాయేమో!...శాలువా అదీ కప్పుకుని పండితుడులాగున్నాడు. ఎందుకు వచ్చాడో కొద్దిగా అర్థమయింది.

"మీ అమ్మగారు వున్నారా" అని అడిగాడు.

"లేదు! దేనికి?" అన్నాను.

"ఆవిడతో కొద్దిగా పనివుందిలెండి" అంటూ లోపలకు వచ్చాడు.

నాకు చటుక్కున జ్ఞాపకంవచ్చింది. ఈయన ధోరణిచూస్తే, అమ్మకు చల్లగా నాలుగు వేదాంతంకబుర్లు చెప్పి వొక రూపాయి చేతపుచ్చుకుపోవడానికి వచ్చాడని అనుకున్నాను. సందేహంలేదు! వాలకం చూస్తే అలాగేవుంది. ఏమిటో, అమ్మకు ఇదొకపిచ్చి! వృద్ధాప్యం వస్తున్నకొద్దీ మనస్సు వేదాంతంమీదికి పోతున్నది. వచ్చిన ప్రతిబ్రాహ్మడూ, ఏదో నాలుగు కబురుచెప్పి ఆమె అతిథ్యం స్వీకరిస్తూవుంటాడు. ఈయన కూడా అందుకోసమే వచ్చివుంటాడు అనుకున్నాను.




# ఊరకే రారు...

కాని ఆయన ఏమీ మాట్లాడకపోవటం చూసి, మళ్ళీ కొద్దిగా అనుమానం వచ్చింది. అయినా అడిగిచూదామని,

"మా అమ్మగారితో పనేమిటండీ?" అన్నాను.

"ఎందుకు! ఆవిడతో నే మాట్లాడుతాను" అన్నాడాయన ముభావంగా.

నాకు రేమీ అర్థం కావటం లేదు. మనిషి చాలా వింతగావున్నాడు. అమ్మతో పనుందంటా రేమిటి? ఏమి, మాతో చెపితే నాలుగు చివాట్లు పెట్టిపంపిస్తామనా! అంతే. అందుకే చెప్పటం లేదు. నిజానికి నాకు ఇలాంటి వాళ్ళంటేగిట్టదు. అమ్మ ఇలాంటి వాళ్ళను పోషిస్తుంటే నామనస్సు వూరుకోదు. వద్దని వాదిస్తూవుంటాను. అయినా వచ్చిన ఈమహాత్ములువూరికే పోరుకదా! ఏరూ చేతికందిన విలువైన వస్తువేదో చంకన పెట్టుకుపోతారు. అందుకే 'ఊరకేరారు మహాత్ములు' అనుకుంటూ వుంటాను.

ఈ వచ్చిన బ్రాహ్మడి ధోరణిచూస్తే, చాలా ఘటికుడిలాగా కనిపిస్తున్నాడు. అయినా ఆయనను వూరికే వదలదలుచుకో లేదు.

"ఎంతవరకు చదువుకున్నారు?"

"పదిహేను పన్నాలు."

"మీ దేవూరండి."

"కులమంచిది! నీకు తెలియదాయేమిటి?"

బాగుంది. నాకేమి తెలుసు? ఆయనను ఎప్పుడన్నా చూస్తేగా! ఈయనను ఎక్కువసేపు వాగించి లాభంలేదని, అక్కయ్య,

"అమ్మగారితో పనేమిటన్నారు?" అంది నవ్వుతూ.

ఆయన ఏమీ మాట్లాడలేదు. కొద్దిగా కోపముడలే వుంది. అందుకే అక్కయ్య పెద్దదిగా అన్న మాటలు ఆయనకు వినిపించలేదు. నేను వూరుకోలేక గట్టిగా.

"మిమ్మల్నే! అమ్మగారితో మీకు పనేమిటి?" అన్నాను.

"నీకెందుకు! నేను మాట్లాడుతానులే! వీలయితే ఆమెకు కబురు చెయ్యండి," అన్నాడు చిరాకుపడుతూ.

ఇది మరీ వింతగావుందే! ఏమిటింత ధనుగా మాట్లాడేస్తున్నాడు. పైగా చిరాకుపడుతున్నాడుకూడా. ఈయనెవరో దక్షిణకోసం వచ్చినట్టు కనపడటం లేదు. ఏదో పెద్ద ఎత్తు వేసినట్లున్నాడు. ఏదైనా వ్రతం కడుతున్నాననో, దేవాలయ నిర్మాణానికి పూనుకున్నాననో చెప్పి, అమ్మదగ్గర తృణమో పణమో పుచ్చుకోవటానికి వచ్చినట్లున్నాడు.

(47-వ పేజీ చూడండి)



గృహోన్ముఖులు

—చిత్రం: శీలం యతిరాజు.

# ఊరకె రారు...

(23-వ పేజీ తరువాయి)

అందుకే నాన్నగారు లేకుండా చూసి వచ్చాడు...సరే! ఈయన ఆటలు సాగనీయకూడదు. తొందరగా అమ్మ వచ్చేలోపుగా వదిలించుకోవడం మంచిదని తోచి,

"చూడండి! మీ సంగతంతా నాకు తెలుసును కాని, మీరు శ్రమపడి మా అమ్మగారి కోసం కనిపెట్టుకుని వుండనక్కరలేదు" అన్నాను.

"ఎందుకు! ఆవిడ వచ్చిన తరువాతనే వెళ్తాను!"

"మీకు కాదూ చెప్పేది! ఆవిడ యిప్పుడప్పుడే రాదు. గుళ్ళో యీవేళ ఏదో పురాణముంది."

"ఆవిడ వచ్చేదాకా వుంటాను లెండి"

చచ్చాము! ఎలా వదిలించుకోవడం! అయినా ఈయన అంతు తేల్చుకోవాలనుకున్నాను. నాలో ఓర్పు నశించింది.

"ఏమండోయ్! చెప్పేది మీక్కాదూ! ఎందుకు అనవసరంగా కూర్చుంటారు. ఆవిడ యిప్పుడప్పుడే రాదు" అన్నాను గొంతు హెచ్చించి.

"నాకూ తొందరపని ఏమీ లేదు. ఆవిడ వచ్చిన తరువాత మాట్లాడి వెళ్తాను."

"మాట్లాడేదేమిటో, మాకు తెలుసు కాని, మీరు దయచేయవచ్చును," అన్నాను విసిగిపోయి.

ఇంతలో అమ్మ గుడినుంచి తిరిగివచ్చింది. ఆవిడ రావటం చూసి ఆయన

"నేను లక్ష్మీపతిశాస్త్రినండి," అన్నాడు.

"ఎవరు నాయనా!" అంది అమ్మ కళ్ళజోడు పైకి లాక్కుంటూ.

"గురు పట్టలేదుటండీ నేను లక్ష్మీపతి శాస్త్రిని! మీ అలుడిని," అన్నాడు.

"నువ్వా, నాయనా! ఎంతసేపయింది వచ్చి!...ఒరే! మధూ! బావకు కాళ్ళు కడుక్కునేందుకు నీళ్ళు తీసుకురా" అంది.

నాకు అంతా వింతగావుంది. ఈయనేమిటి, మా ఇంటి అలుడేమిటి! అమ్మకేమి పిచ్చిపట్టలేదుకదా!

"ఏమిటమ్మా! బావ అంటావేమిటి?" అన్నాను.

"నీకు తెలియదా యేమిటి! అతను మన సుశీల మొగుడురా."

"చంపేశావు! ఈ పిలకశాస్త్రి అక్కయ్య మొగుడా! ఎవరన్నా వింటే నవ్విపోతారు"

"అదేమిటిరా! అలా అంటావు? నీకు ఏమి తెలుసునని మాట్లాడుతున్నావు. దాని పెళ్ళికి నీకు బాగా చిన్నతనం. నీకేమి గుర్తు వుంటుంది.

"అయితేనుటుకు, ఆయన ఇన్నేళ్ళు పోయాక యిప్పుడు రావడమేమిటి?"— వింతగా చూశాను.

"మా అమ్మగారు. కోడలుని తీసుకురమ్మని చెప్పిందండి," సిగ్గుపడుతూ చెప్పాడాయన.

"అలాగే నాయనా! మీ మామగారు రాగానే చెప్తాను...ఒసే సుశీలా! అలా ఊరికే నుంచోకపోతే. లోపలకుపోయి మంచితీర్థం తీసుకురా కూడదుటే" అంది అక్కసుతో కేకలేస్తూ.

నాకు నవ్వాలో, ఏడవాలో తెలియడం లేదు. అమ్మ ధోరణి ఏమిటో అర్థం కాకుండావుంది. ఆవిడకు ఈమధ్య బాగా పిచ్చి పట్టింది. ఎలాగయినా వెంటనే మా సుశీలను కాపురానికి పంపించాలని ఆవిడ తాపత్రయం! ఆ తాపత్రయంలో ఎవరయినా వొక పాతికేళ్ళ మనిషి మా యింటికి వస్తే ఆయనే తన "అలుడు" అనుకుంటూ వుంటుంది. కంటికి చత్వారం వచ్చిందేమో, ఈ మధ్య ఆవిడకు ఏదీ సరిగా కనిపించటం లేదు. అందువలన, మేము ఎవరమూ యింట్లో లేనప్పుడు, ఏ మహానుభావుడయినా వచ్చి యింటిలో అన్నీ దోచుకుపోయినా ఆవిడకు తెలియదు. ఏమయినా యిప్పుడొచ్చిన వ్యక్తి ఎలాంటి వాడో నిర్ణయించుకోలేకపోయాను. దానికి తగ్గట్లు అమ్మ ఈయనను చూసి "అల్లుడు! అలుడు," అంటుంది. ఇదెక్కడి ఖర్మ! ఏమయినా సరే! ఆయనను వదిలిపెట్టడం యిష్టంలేక,

"ఏమయ్యా! ఏమిటీ వేషం?" అని గట్టిగా అన్నాను.

"చూండండి. అత్తగారూ! ఎలాంటి మాట లంటున్నాడో! ఇందాకటినుంచి చూస్తున్నాను. ఒక టేగోల!...పెద్దంతరం చిన్నంతరం వుండనక్కరలే!" అన్నాడాయన

అమ్మ నన్ను వెంటనే చివాట్లు పెట్టింది. "ఒరే! మధూ! బాపను పట్టుకుని అంతమాట లనవచ్చునటరా తప్పుకదూ!" అని ఆయన వంకకు తిరిగి "నాయనా! మా వాడి మాటలకు మనస్సు కష్టపెట్టుకోబోకు! వాడి రీతే అంత..." అంది.

పరిస్థితి అంతకంతకు విషమించిపోతున్నది ఈయనెవరో నమ్మల్ని మోసం చేయటానికి వచ్చాడు. సందేహంలేదు! ఇలా నేను అనుకుంటూవుండగానే ఆయన అమ్మ వంకకు తిరిగి.

"చూడండి, అత్తగారు! నేను ఈపూటే మళ్ళీ తిరిగి వెళ్ళిపోదామను కుంటున్నాను. మామగారు ఈలోపల వస్తారో రారో!... మరి నేను వస్తాను!" అంటూ కుర్చీలోనుంచిలేచి, ఏదో జ్ఞాపక మొచ్చినట్లు "అన్నట్లు నాకు అవసరంగా వొక వంద రూపాయిలు కావలసివచ్చినాయండి! మామగారువుంటే ఆయనను అడిగి తీసుకునే వాడిని! కానీ ఆయనలేరే! పెద్ద చిక్కే వచ్చింది..." అంటూ ఏదో నసిగాడు.

నాకు పరిస్థితి యిప్పుడు బాగా అర్థమయింది. ఇంతలోనే అమ్మ "ఒరే మధూ! పెట్టెలో వొక వందరూపాయలు తెచ్చి బావకు యివ్వరా!" అంది.

నాకు వళ్ళు మండిపోయింది. ఆయనను అమాంతం నమిలి మింగేద్దామన్నంత కోపం వచ్చింది. అయినా ఎలాగో వోర్చుకుని "ఆయనకు డబ్బు యివ్వటమేమిటమ్మా! నీకేమయినా మతిపోయిందా! ఆయన ముఖమెప్పుడయినా మనము చూశామా!" అన్నాను.

"ఒరేయ్! కబుర్లుచెప్పక వెళ్ళి డబ్బు తీసుకురా!" అని నాకు చెప్పి, ఆయనతో "నాయనా! భోజనంచేసి పోదువుగాని వుండు!" అంది.

"లేదండి! నేను త్వరగా వెళ్ళిపోవాలి. నాకు యింటిదగ్గర ముఖ్యమైన పనులు వున్నయ్!" అన్నాడాయన.

"అయితేమాత్రమేమి! భోజనం ఎంతసేపు కావాలి!...పది నిముషాలలో వంట అయిపోతుంది" అంది అమ్మ.

ఇంతలోనే నాన్నగారు వచ్చారు. ఆ బ్రాహ్మణుడిని చూసి 'ఎవరన్నట్లు' నా వంక చూశారు. నేను అంతవరకూ జరిగిన భాగవతం వినిపించాను. దానితో ఆయనకు వళ్ళుమండి,

"ఏమయ్యో! బయటకు నడు!... నేనింకా నువ్వేదో మామూలు బ్రాహ్మడను కున్నాను" అన్నారు కటువుగా.

ఆయన గతుక్కుమన్నాను. మారుమాటాడకుండా, శాలువ కప్పుకుని బయటికి నడిచాడు. ఆయన అటువెళ్ళంగానే "ఎంత సేపయిందేమిటి, ఈయనవచ్చి" అన్నారు నాన్న నావంకకు తిరిగి.

"ఒకగంట కావస్తున్నది!...తనకొక వందరూపాయలు కావాలంటాడు" అన్నాను.

"నాకు తెలుసుగా! ఊరికేరారు మహాత్ములు" అన్నారు నవ్వుతూ. ★

RATNAM'S 'N' OIL
సేవించిన పూర్తి సంతోష సౌఖ్యము లనుభవించగలరు. 1 సీసా రూ. 11-4-0.
ఎడ్రెస్సుతో జాబు వ్రాయండి.
డాక్టర్. రత్నం సన్స్,
మలకపేట బిల్డింగ్స్, ఆజంపురా మార్కెట్ వద్ద— హైద్రాబాదు. 2.